# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 141. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.12.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## పారిస్‌లో ప్రధాని మోడీకి ఘన స్వాగతం..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీకి పారిస్‌లో ఘన స్వాగతం లభించింది. ఎలిసీ ప్యాలెస్‌లో ఆ దేశ అధ్యక్షుడు ఎమాన్యువల్ మాక్రన్.. వెల్కమ్ డిన్నర్ ఇచ్చారు. పారిస్‌లో జరగనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. మాక్రన్, మోడీ మధ్య మంచి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. మోడీని మాక్రన్ ఆలింగనం చేసుకున్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మాక్రన్ వెల్కమ్ చెబుతూ ఓ పోస్టు పెట్టారు. ఎలిసీ ప్యాలెస్‌లోకి మోడీ ఎంట్రీ ఇచ్చిన వీడియోను కూడా ఆయన పోస్టు చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పారిస్ చేరుకున్నారు. మాక్రన్‌తో పాటు జేడీ వాన్స్‌ను కూడా మోడీ కలుసుకున్నారు. నెల క్రితమే అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. సుస్వాగత విందులో ముగ్గురు కలిసి దిగిన ఫోటోలను ప్రధాన మంత్రి కార్యాలయం షేర్ చేసింది. పారిస్‌లో భారతీయ సంతతి ప్రజలు మోడీకి ఘన స్వాగతం పలికారు.

## హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న బ్రిటన్ ప్రధాని..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జీ7 దేశాల నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న తొలి ప్రధానిగా నిలిచారు. ఈ విషయాన్ని యూకే ప్రధాన మంత్రి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా టెరెన్స్ హిగ్గిన్స్ ట్రస్ట్‌తో కలిసి ప్రధాన మంత్రి స్టార్మర్ ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని..అందులో పాల్గొనడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా అనిపించిందని తెలిపారు. కొన్ని క్షణాల్లో పూర్తయ్యే ఈ పరీక్షను ఒక వారం పాటు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్న స్టార్మర్.. ఆ లక్ష్యాన్ని చేరేందుకు ప్రజలు ముందుకొచ్చి పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

# ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దోహదపడతాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమన్నారు. ఈరోజు బంజారాహిల్స్‌లోని తన నివాసంలో పార్టీ శ్రేణులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను అప్రమత్తం చేసి పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు రూట్ మ్యాప్ రూపొందించుకోవాలని నేతలకు సూచించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు రిహార్సల్స్ అవుతాయన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేయగలిగితే గెలుపు సులువవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ ఏడాదిలో సాధించిన విజయాలను స్థానిక సంస్థల ఎన్నికల నాటికి విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,



ఏడాది కాలంలో ఎన్నో పనులు చేసిందన్నారు. ఉపాధ్యాయ సహా పలు నియామకాలు చేపట్టినట్లు చెప్పారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మోసగించిన కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజరు ఇంట్లో ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనానికి ఓ కుటుంబం ఖమ్మం వరదల్లో కొట్టుకుపోయిందని గుర్తుచేశారు. ఆ వరదల సమయంలోనూ, ఏడాది పొడవునా ఓడిపోయినా బీఆర్ఎస్ ప్రజలకు అండగా నిలబడింద న్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్‌కు కొంత నష్టం జరిగిందన్నారు. వరదలో కుటుంబం కొట్టుకుపోతుంటే హెలికాప్టర్ పంపించి కాపాడలన్న సోయి లేని సర్కారులో పెద్దలు బర్త్ డే పార్టీలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ప్రాణం విలువ తెలిసిన తాము బీఆర్ఎస్ హయాంలో భూపాలపల్లిలో వరదల్లో హెలికాప్టర్ పంపించి కాపాడినట్టు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి పని కాంట్రాక్టు ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుందనీ, కాంట్రాక్టు మంత్రి, ఆయన కమీషన్ల కోసమే సీఎం పని చేస్తున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం 30 శాతం కమీషన్లు తీసుకుని పని



చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. రుణమాఫీ చేయకుండా రైతులను, జనాభాను తగ్గించి బీసీలను ..ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హనీమూన్ అయిపోయిందని హెచ్చరించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారనీ, ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందని తెలిపారు. తాను త్వరలోనే ఖమ్మం పర్యటనకు వస్తానని కేటీఆర్ వారితో చెప్పారు.

# బీసీల్లో కులాల వారీగా లెక్కలు బయటపెట్టాలి

జగిత్యాల :అమృత్ తెలంగాణ: బీసీల్లో కులాల వారీగా ఎంత జనాభా ఉన్నదో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. తప్పుడు లెక్కలు చెప్పడం, బీసీ ఉద్యమ నాయకులు, కుల సంఘాలతో సీఎం మాట్లాడకపోవడం సరికాదన్నారు. 42 శాతం రిజర్వేషన్స్ ఇచ్చే వరకు బీసీలందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసీఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే, రేవంత్‌రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉన్నదని చెబుతూ.. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది కానీ సరిగ్గా పని చేయదని జోస్యం చెప్పారు. తూ.తూ మంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని, కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్‌రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందని, బీసీల సంఖ్యను తక్కువ చూపిస్తోందని అన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్‌గాంధీ పార్లమెంటును కూడా తప్పుదోవ పట్టించారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని, రైతులకు నీళ్లిచ్చే తెలివి లేదని విమర్శించారు. రాజకీయ కక్షను పక్కనపెట్టి



సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్నారని, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కార్యకర్తలు చెక్కు చెదరలేదని, ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందని అన్నారు.

# భారత తీరరక్షక దళం మాజీ డైరెక్టర్ జనరల్‌పై సిబిఐ కేసు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: భారత తీరరక్షక దళం (కోస్ట్‌గార్డ్) మాజీ డైరెక్టర్ జనరల్ కె.నటరాజన్‌పై సిబిఐ కేసు నమోదు చేసింది. సీనియర్ అధికారుల వార్షిక రహస్య నివేదిక (ఎసిఆర్), డాసియర్‌లను తారుమారు /మార్పు చేయడం ఆరోపణలపై కె. నటరాజన్ సహా పలువురిపై కేసు నమోదైనట్లు సిబిఐ అధికారులు మంగళవారం తెలిపారు. నేరపూరిత కుట్ర, మోసం, ఫోర్జరీ కేసుల్లో నటరాజన్‌ను నిందితుడిగా పేర్కొన్నారు. నటరాజన్ 2019 జులై 1న కోస్ట్‌గార్డ్ 23వ డైరెక్టర్ జనరల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2021 డిసెంబర్‌లో పదవీవిరమణ పొందారు. తనఎసిఆర్‌లు/డాసియర్‌ల సంఖ్యాపరమైన అంచనాను ఉద్దేశపూర్వకంగా తగ్గించడంతో 2019లో తాను అదనపు డైరెక్టర్ జనరల్‌గా (ఎడిజి)గా ప్రమోషన్ పొందలేకపోయానని ఐజి రాకేష్ పాల్ 2021 జులై 7న రక్షణ శాఖ కార్యదర్శి కార్యాలయానికి తెలిపారు. పాల్ 2022 ఫిబ్రవరిలో ఎడిజిగా ప్రమోషన్ పొందడంతో పాటు 2023 ఫిబ్రవరిలో డిజిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2023 జులైలో 25వ కోస్ట్‌గార్డ్ డిజిగా నియమితులయ్యారు. అయితే పాల్ 59 ఏళ్ల వయస్సులో 2024 ఆగస్ట్ 18న చెన్నైలో మరణించారు. రాకేష్ పాల్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని, గత ఏడుసంత్సరాల ఎసిఆర్‌లను పరిశీలించాలని జాయింట్ సెక్రటరీ (సాయుధ దళాలు), జాయింట్ సెక్రటరీ (బిఆర్ఒ అండ్ సెర్)తో కూడిన నిజనిర్ధారణ కమిటీని రక్షణమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. 2019 సెప్టెంబర్ నుండి ఎడిజి ర్యాంక్‌కు పదోన్నతి కోసం పరిశీలనలో ఉన్న ఐజిలు/ఎడిజిలకు సంబంధించి గత ఏడేళ్ల ఎసిఆర్‌లను పరిశీలించాలని కమిటీని కోరింది. 2019 మరియు 2021లో జరిగిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) సమావేశాల్లో ఎడిజి ర్యాంక్ పదోన్నతి



కోసం పరిశీలనలో ఉన్న కొన్ని అధికారుల ఎసిఆర్‌లలో అక్రమాలు జరిగాయని కమిటీ నివేదించినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొంది. పలువురు అధికారుల ఎసిఆర్‌లు/డాసియర్‌లలో మార్పులు జరిగాయని, కొంతమంది ఎసిఆర్‌లు కూడా గల్లంతైనట్లు గుర్తించింది. ఐజి రాకేష్ పాల్‌ను మరో ఇద్దరు అధికారల కంటే తక్కువగా 3వ స్థానంలో ఉంచడంతో .. 2019లో జరిగిన డిపిసిలో ఆయన పదోన్నతి పొందలేకపోయారని కమిటీ తేల్చింది. ఐజి రాకేష్ పాల్ ఎసిఆర్‌లో మార్పులు 2019వ సంవత్సరంలో కోస్ట్‌గార్డ్ డిజి కె.నటరాజన్ హయాంలో జరిగినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొంది.

## బోడుప్పల్ లోని శ్రీ బ్రీలియంట్ టెక్నో హై స్కూల్ లో ప్రిన్సిపల్ అరాచకం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మేడిపల్లి పీఎస్ పరిధి బోడుప్పల్ లోని శ్రీ బ్రీలియంట్ టెక్నో హై స్కూల్ లో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది.

స్కూల్లో విద్యార్థులపై ప్రిన్సిపల్ రవీందర్ రావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విద్యార్థులను ప్రిన్సిపల్ రూమ్ కి పిలుచుకొని ప్రయివేటు పార్ట్స్ ను టచ్ చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్నాడని విద్యార్థులు ఆరోపించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపల్ క్యాబిన్లో విద్యార్థులపై వికృత చేష్టలు చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు కావడంతో వీడియో వైరల్ గా మారింది.

# ఈవీఎంల డేటా జోలికెళ్లొద్దు

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: ఎన్నికలు ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నుంచి సమాచారాన్ని తొలగించడానికి ఎలాంటి పద్ధతులు పాటిస్తున్నారో తెలియచేయాల్సిందిగా భారత ఎన్నికల కమిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం కోరింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఇవిఎంల్లోని మెమొరీ లేదా మైక్రో కంట్రోలర్లు, పార్టీ చిహ్నాల లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను దగ్ధం చేశారా లేదా నిర్ధారించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈ అంశంపై స్పందించాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఈ వెరిఫికేషన్ క్రమంలో డేటాను తుడిచివేయడం లేదా రీ లోడ్ చేయడం వంటి చర్యలకు దూరంగా వుండాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాలతో కూడిన ప్రత్యేక బెంచ్ ఆదేశించింది. 15 రోజుల్లోగా తమ సమాధానాన్ని తెలియచేయాలని ఇసిని కోరింది. మార్చి 3వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో




విచారణకు వాయిదా వేసింది. ఎన్‌జీఓ అయిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పాత కాగితపు బ్యాలెట్ పద్ధతికే తిరిగి మళ్లాలంటూ వచ్చిన డిమాండ్‌ను గతేగాది ఏప్రిల్ 26న సుప్రీం తిరస్కరించింది. పోలింగ్ పరికరాలన్నీ కూడా సురక్షితంగా వుంటాయని, బూత్‌ల స్వాధీనాన్ని, బోగస్ ఓటింగ్‌ను రద్దు చేస్తాయని పేర్కొంది. అయితే ఓడిపోయిన అభ్యర్థులు కావాలనుకుంటే ఇసికి ఫీజు చెలించి మైక్రో చిప్‌లను పరిశీలించుకోవడానికి అనుమతించింది. సింబల్ లోడింగ్‌యూనిట్లకు సీల్ వేయాలని వాటిని ఒక కంటైనర్‌లో పెట్టి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని గతేడాది మే 1న కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫలితాలు వెలువడిన 45రోజుల వరకు ఈవీఎంలను భద్రపరచాలని కోరింది. అయితే ఆ ఆదేశాలకు అనుగుణంగా ఇసి పద్ధతుల్లేవంటూ ఏడీఆర్ తన తాజా పిటిషన్‌ను దాఖలు చేసింది.

# మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలన్న మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మంద కృష్ణ, మాదిగ ఉపకులాల ప్రతినిధులు మంగళవారం సీఎంతో సమావేశమై చర్చించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను చట్టబద్ధంగా ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో సీఎం మాట నిలబెట్టుకున్నారని అభినందించారు.



# ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలి




ముషీరాబాద్: అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీనీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అందరి బతుకులను రోడ్డుపాలు చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద సోమవారం ఆర్ఎంపీ, పీఎంపీల మహాధర్నా నిర్వహించారు. ధర్నా వద్దకొచ్చిన హరీశ్‌రావు వారికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎంపీ, పీఎంపీలపై బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి కేసులూ లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయభ్రాంతులకు గురిచేసి, అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్ ఇస్తామన్నారని, ఇప్పుడు రోడ్లపైకి తెస్తున్నారని విమర్శించారు. వారిపై ఆరోగ్యశాఖ అధికారుల వేధింపులను ఆపాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయలేదని, దీనిపై చర్చకు ఏ గ్రామానికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గతంలో తాము ఇచ్చిన పథకాలు, రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఫీజురీయింబర్స్‌మెంట్, కేసీఆర్ కిట్, వృద్ధుల రెండు నెలల పెన్షన్ ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులు మళ్లిం చారని ఆరోపించారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన ఆయుధం లేదని, దానితో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 50 వేల మంది ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ వైద్యాన్ని నమ్ముకుని బతుకుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 429 జీవో ప్రకారం ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని, మెడికల్ కౌన్సిల్ అధి, కారుల దాడులను వెంటనే ఆపాలని కోరారు. ప్రభుత్వ హయాంలో హెల్త్ గైడ్స్‌గా గుర్తించి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.

తమపై పెట్టిన కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్, గ్రామీణ వైద్యుల సమైక్య రాష్ట్ర ప్రధాన

కార్యదర్శి మిట్టపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు హు స్సేన్, గౌరవ అధ్యక్షులు హరిబాబు, వివిధ జిల్లాల నుంచి ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## అభాగ్యులు నిరుపేదల గూడు ఎక్కడ..



చెట్లు పైపులే వారి నివాసాల.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వాలు చేస్తున్నది శూన్యమేనా,...... 1800 కోట్ల దేవాలయం: 2000 కోట్లు పార్లమెంటు: 1750 కోట్లు వాల్మీకి విమానాశ్రయం: 3000 కోట్లు పటేల్ విగ్రహం : 4000 కోట్లు శివాజీ విగ్రహం : ....మన దేశం పురోగతి వైపు పయనిస్తోంది.... దీనిని ఆయన బంగ్లా పై అంతస్తు నుంచి చూస్తున్న 'భరతపుత్ర'.... లోయర్ ఫ్లోర్ అతని భార్య మరియు పిల్లలు విందును ఆస్వాదించడం చూడవచ్చు ...

**అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేవల్ రాములు,**

## అవినీతి చేప చిక్కింది
## లంచం లంచం లంచం



అమృత్ తెలంగాణ: లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ వికారాబాద్ జిల్లా దారుర్ ఎస్సై వేణుగోపాల్ గౌడ్.. గతంలో తాండూర్ పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ గౌడ్.. దారుర్ మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన ఓ కేసు నుండి తప్పించేందుకు 70 వేల రూపాయలు డిమాండ్ చేసిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ ను నేడు సాయంత్రం 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో చిక్కారు

## రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు

అమృత్ తెలంగాణ: హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. నేటి సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందం


### నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి గారి అధ్వర్యంలో మండల అధ్యక్షులతో సమావేశం



అమృత్ తెలంగాణ: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిపించుకుందామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ తెలిపారు.నేడు నేరేడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఈ రోజు బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ అన్ని మండల అధ్యక్షుల సమావేశంలో దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను యువజన కాంగ్రెస్ సభ్యులు నాయకులు యువతకు వివరించాలని అలాగే రాబోయే రోజులలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని కార్యకర్తలందరూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి గెలిపించేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడే వసంత్ నేరడిగొండా మండల అధ్యక్షులు హీరసింగ్,తలమడుగు మండల అధ్యక్షులు సాయికిరణ్ , భీంపూర్ మండలం అధ్యక్షులు ముషన్ , సిరికొండ మండల అధ్యక్షులు సంజీవ్ ,

ఇచ్చోడ మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్ , బజరత్నూర్ మండల అధ్యక్షులు దినేష్ కుమార్, బోథ్ మండల అధ్యక్షులు యాటకిరి రాజు, నేరేడిగొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రహిల్ మాలిక్, సోషల్ మీడియా కో కన్వీనర్ పవర్ రాజేష్, యువ నాయకులు, సద్దాం , సల్మాన్, మక్బూల్,నాయకులు తొడసం శంకర్, పాలా శంకర్, మహేందర్ , శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డీ , సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## సోనాల మండలం ఎస్సీ మాంగ్ కులస్థులను ఎస్సీ వర్గీకరణ గ్రూప్-1 నుంచి గ్రూప్-2 లో చేర్చుటకై - విజ్ఞానము.



అమృత తెలంగాణ : కులస్థులము ఇంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2001-2004 లో కొనసాగిన వర్గీకరణలో మాదిగ కులస్థులతో పాటు గ్రూప్-బి లోనే ఉన్నాము. మరియు ప్రస్తుతము 2024 లో గౌరవనీయ డా. షమీమ్ అఖ్తర్ గారి నేతృత్వంలో ఏర్పాటైన కమీషన్కి కూడా సుమ్మల్ని (మాంగ్ కులస్థుల్ని) గ్రూప్-2లో ఉంచమని నివేదించడం జరిగింది కాని ఇప్పటి నివేదికలో మమ్మల్ని (మాంగ్ కులస్థుల్ని) మాదిగలతో పాటు గ్రూప్-2 లో కాకుండా గ్రూప్-1 లో చేర్చడం జరిగింది. మాంగ్ సమాజానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుంది సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాదిగ సోదరులతో సమానంగా ఉన్న మేము, తరతరాలుగా మాదిగ సోదరులతో పాటు సమాన వృత్తి, డప్పు కొట్టడం, చెప్పులు కుట్టడం చేశాము. ఇప్పటికి అదే వృత్తిలో కొనసాగుతున్నాము. కావున మాపై దయతలంచి మమ్మల్ని (మాంగ్ కులసుల్ని) గ్రూప్-1 లో కాకుండా మాదిగ సోదరులతో పాటు గ్రూప్-2లో చేర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా మాంగ్ కులస్థుల ఆవేదన తెల్పగలరని మా విన్నపం. మాంగ్ కులస్థులు గ్రా. ఘన్పూర్, దించలరి, మం. సోవాల

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## నిర్మల్ పట్టణంలో అక్రమ ఇసుక నిల్వలపై కొరడా జులిపించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నిర్మల్ పట్టణం లో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ స్వయంగా అక్రమంగా ఉంచిన ఇసుక నిల్వలపై ఆకస్మికంగా గాజుల్ పెట్, రాంనగర్, మంజులపూర్ ప్రాంతాల్లో తిరిగి సీజ్ చేయటం జరిగింది. ఇట్టి తనిఖీల్లో ఎస్పి తో పాటు నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా ఐపిఎస్, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, అర్బన్ తహసిల్దార్ రాజు, పోలీస్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ టీం, స్పెషల్ టాస్క్ ఫోర్సెస్ లను ఏర్పాటు చేశామని, అనుమతులు లేకుండా జిల్లాలో వేర్వేరు ప్రాంతాలనుండి ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విశ్వసనీయమైన సమాచారం తో 17 ఇసుక రీచ్ లు మరియు 35 ఇసుక నిల్వలను ఉన్నాయని సమాచారం ఉంది అని తెలియజేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ సిబ్బందితో ఆన్లైన్ మీటింగ్ ఏర్పాటు చేసి అందరికీ ఇట్టి అక్రమ నిల్వలపై సూచనలు ఇవ్వటం జరిగింది. జిల్లాలోని గోదావరి, స్వర్ణ వాగు, శుద్ధ వాగు , పరిసర ప్రాంతాల్లో నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిసింది కాబట్టి అట్టి ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించే పోలీస్ సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. అన్ని ప్రాంతాల్లో తిరిగి ఇసుక అక్రమ నిల్వలు టానికి చేసి రెవిన్యూ అధికారుల సహకారం తో సీజ్ చేయాలని తెలియజేసారు. ఇసుక రీచ్ లనుండి ఎవరు అనుమతులు లేకుండా ఇసుక తరలించకుండ చూడాలన్నారు. ఈ ఆన్లైన్ మీటింగ్ లో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐ.పి.ఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐ.పి.ఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డిఎస్సి 2024 అభ్యర్థులతో సచివాలయాన్ని ముటడిస్తాం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం, ఆదివాసీ విద్యార్థి సంఘం.. 2024 డిఎస్సి రిక్రూట్మెంట్ లో అక్రమ నియామకాలు ఆదిలాబాద్ జిల్లా డి ఈ ఓ ప్రణీత గారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి 2024 DEO ఉపాధ్యాయ నియామకలో ఫేక్ సర్టిఫికెట్స్ లతో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే తొలగించాలి రాష్ట్రము లోని అన్నీ జిల్లాలో రివెరిఫికేషన్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరగాలి, నకిలీ బోనాఫైడ్ ఇచ్చిన ప్రవేటు పాఠశాల ఉట్నూర్ సన్ సైన్ స్కూల్ ప్రిన్సిపల్ షబీర్ పై క్రిమినల్, చీటింగ్ కేసులు నమోదు చేసి పాఠశాల యొక్క గుర్తిపు రద్దు చేయాలి, సర్టిఫికెట్స్ పరిశీలనలో ఆలసత్వం వహించిన అధికారుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి, NCRT గుర్తింపు లేని కాలేజీల ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందిన PET, P.Dలను తొలగించాలి. నకిలీ సర్టిఫికెట్స్ లతో ఉద్యోగాలు పొందినట్టు ప్రభుత్వ ఇంటలిజెన్స్ విభాగం గుర్తించడం జరిగింది, ఇంటలిజెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఫేక్ ఉద్యోగస్తుల లిస్టును ప్రభుత్వం బహిర్గతం చేయాలి, ఫేక్ సర్టిఫికెట్ తో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను తొలగించి తర్వాత ర్యాంక్ వచ్చిన అభ్యర్థులతో ఉద్యోగాలు భర్తీ చెయ్యాలి, ఆదిలాబాద్ జిల్లా డి,ఈ,ఓ ప్రణిత విధుల నుంచి తొలగించాలి,లేని పక్షంలో దళిత ఆదివాసీ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు,2024 DSC అభ్యర్థులతో కలిసి తెలంగాణ




: మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘ నేతలు

రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడి చేస్తాం అని హెచ్చరిస్తున్నాము, ఈ కార్యక్రమం లో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిడాం జంగుదేవ్ పటేల్,Tsso జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత,ఆదివాసీ విద్యార్థి సంఘం ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంగం దీపక్ కుమార్, నాయకులు ఆత్రం ఉపేంద్ర, కోటేష్, తుకారాం, మోతిరం పాల్గొన్నారు.

# సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీలు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అఖిల భారతీయ మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాసరావు పాటిల్ అధ్యక్షతన సోమవారం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర జిల్లా యువజన మహిళా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ వివరాలు. రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షునిగా నాలుగవసారి సుకుమార్ పెట్టుకులే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సురేష్ గురునులే బేల మండల్, నారాయణ గురునులే వాంకిడి మండల్ ఎన్నికైనారు. రాష్ట్ర కోశాధికారిగా సతీష్ గురునూలే ఆదిలాబాద్ ఏకగ్రీవంగా ఎన్నికగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ బెజ్జూర్ ఎన్నికయ్యారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా వినోద నాగోషి హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉజ్వల ఉమేష్ రావు డోలే, ప్రధాన కార్యదర్శిగా వనిత చౌదరి, ఉపాధ్యక్షురాలుగా కోట్రంగి గోదావరి, కోశాధికారిగా లక్ష్మీ షిండే, సాంస్కృతిక కార్యదర్శిగా లీనా అంబేకర్, సంయుక్త కార్యదర్శిగా గంగుతాయి షిండే, శాలిని ప్రధాన్, కార్యవర్గ సభ్యులుగా మనిషా గురునులే, కల్పన పెట్కులే, స్మిత పెట్కులే, సంగీత గురుణులే, అంజలి పెట్కులే, తాను బాయి తాంసి జన బాయ్ వాడై సంజీవిన షిండే లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా అడ్వకేట్ ఉమేష్ రావు డోలే ఎన్నికగా కాగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాడఈ పాండురంగ్ (బెండర, వాంకిడి) ఏకగ్రీవంగా ఎన్నికైనరు. ఉమ్మడి జిల్లా పటేల సంఘం అధ్యక్షునిగా నారాయణ షిండే (కేరమేరి) ఎన్నిక కాగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా నాగోషే శంకర్ (ఆసిఫాబాద్) ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. యువజన విభాగం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షునిగా మొహూర్ల శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగోషిసాగర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా కోట్రంగి సాగర్, వాడే సుధాకర్ ఎన్నుకోబడ్డారు. జాయింట్ సెక్రటరీగా ముహూర్లి తిరుపతి, సెండే చంద్రశేఖర్, మొర్లే సతీష్, మాండూరి ఉల్లాస్, ప్రచార కార్యదర్శిగా నికోడే రమేష్, ఉపాధ్యక్షులుగా లేనగురి శంకరులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నందకిషోర్ నాగోషి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ కోట్రంగి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ ముహూర్లే ,కోశాధికారిగా రమేష్ గూర్ణులే , రాందాస్ మొర్లే ఎన్నిక కాగా, కార్యవర్గ సభ్యులుగా అశోక్ నాగోషే, సునీల్ షిండే, దత్త గురుణులే, అశోక్ షిండే, సతీష్ లేనగురి, ఉద్ధవ్ వాడగురే లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా విజయ్ వాడగురే, ప్రధాన కార్యదర్శిగా ఉత్తం వాడగురే, ఉపాధ్యక్షుడిగా విట్టల్ కోట్రంగే, సంయుక్త కార్యదర్శిగా అంబాదాస్ షిండే కోశాధికారిగా బండారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ చౌదరి, రవీందర్ షిండే, బెల్లపు రమేష్, గజానంద్ గురునులే లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మహా కుంభమేళలో ఎమ్మెల్యే దంపతులు.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మహా కుంభమేళలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాధువుల నుంచి ఆశీర్వాదాలు పొందారు. మహా కుంభమేళా ప్రపంచంలోనే అద్భుతమైన ఆధ్యాత్మికమైన అపురూపమైన దృశ్యం అని ఆయన అన్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కోట్ల సంఖ్యలో భక్తులు తరలిరావడం చూస్తుంటే ఇలాంటి మహా అద్భుతమైన ఘట్టంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కోట్లాదిమంది భక్తులు వస్తున్న భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

# సంస్కృతి సమ్మేళన సభ లో పాల్గొని గుస్సాడి నృత్యం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.









అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఇంద్రవెల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం జిల్లా లెవెల్ ట్రైబల్ కల్చరల్ మీట్ 2024-25 కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులు ప్రదర్శించిన ఛాయ చిత్ర కళ, తదితర వాటిని తిలకించి , LMS app ను సబ్ కలెక్టర్ యువరాజ్ తో కలసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భారత దేశంలో వివిధ జాతులు, వివిధ సంస్కృతులు భిన్న దృక్పదాలు ,భిన్న తెగలు ఉన్నప్పటికీ ఒకరి సంస్కృతి నుండి ఇంకొకరి సంస్కృతికి చాలా విషయాలు మానవ మాధ్యమం ద్వారా చేరి ఒక స్నేహ సంబంధాన్ని మానవ బంధాలను పెంచే విధంగా తోడ్పడుతున్నాయని ,ప్రతి ఒక్కరూ తమ సంస్కృతిలో ఉన్న గొప్పదనాన్ని చాటి చెప్పుకునే అవకాశం మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. .మన సంస్కృతిని కాపాడుకుంటూ ఇతర సంస్కృతులను గౌరవించడం తద్వారా సమానతను సాధించడమే లక్ష్యంగా సమగ్ర శిక్ష తెలంగాణ వారు ఈ సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో సంస్కృతి సమ్మేళనం,- భిన్న సంస్కృతులు ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంద్రవెల్లి నందు నిర్వహించుటకు, అందులో గోండు సంస్కృతిలోని చిత్రకళ ,నృత్య కళ -గుస్సాడీ థింసా లను పిల్లలకు నేర్పి వారిచే ప్రదర్శనలు ఇప్పించడానికి రెండు రోజుల వర్క్ షాప్ ను ఫిబ్రవరి 10, 11 తేదీ లలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ రోజు జరిగిన సంస్కృతి సమ్మేళన సభ నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలందరూ గుస్సాడి, థింసా, తీజ్ నృత్యాలను ఎంతో కన్నుల పండుగగా ప్రదర్శించారని, ఈ సంప్రదాయాలు ఎప్పటికి ఇలాగే ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక రీతిలో ఆకట్టుకొని, పిల్లలచే వేయ బడిన గోండు చిత్ర కళ ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, మంచి చేయి తిరిగిన చిత్రకారుల చిత్రాలతో సమానంగా ఉన్నాయని, ఈ చిత్ర కళ ను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలపాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు వేసిన వివిధ రకాల నృత్యాలను తిలకించి, చిన్నారులతో కలసి గొండ్ నృత్యం లో పాల్గొన్నారు. అనంతరం స్టేట్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ , T - SAT ద్వారా రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి Smt.Dr.యోగితరాణా పదవ తరగతి విద్యార్థుల పరీక్షలకు సంసిద్ధత పై టెలికాస్ట్ చేయబడిన కార్యక్రమాన్ని విద్యార్థులతో కలసి తిలకించి, తమకు గల సందేహాలను విద్యార్థులు నివృత్తి చేసుకో వలసిందిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదటిసారిగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యాశాఖ వారు నిర్వహిస్తున్న LMS app ను ZPSS0 ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రణీత ఎమ్మార్వో ప్రవీణ్ , సెక్టార్అధికారి ఉదయశ్రీ ఎంఈఓ శ్రీ మను కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సాకేత్ రామ్ మోహన్ , ఏపిసి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం జిల్లా లెవెల్ ట్రైబల్ కల్చరల్ మీట్ 2024-25 కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ఛాయ చిత్ర ఫోటోలను తిలకించి మాట్లాడుతున్న దృశ్యం

# హలో బంజారా ఛలో బాసరా మరో నంగరా జాగో బంజారా తేది - 16-02-2025 సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఈ నెల 16 నాడు సమయం 12-00గ నిర్మల్ జిల్లా బాసర లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని సేవాలాల్ ఉత్సవా కమిటీ సభ్యులు లంబాడా హక్కుల పోరాట సమితి ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు. లంబాడిలా ఆరాధ్యదైవం ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతినీ పురస్కరించుకొని ఈ నెల 16-02-2025నాడు వేదిక గోదావరి నది ఒడ్డున బాసర లో జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతితులు గౌ. మంత్రులు ఎమ్మెల్యేలు ట్రైకర్ చైర్మన్ లంబాడి /బంజారా మహారాతులు మేధావులు ఉద్యోగులు యువకులు మహిళలు తదితరులు పాల్గొననున్నారు



# ఎడ్ బిడ్ మల్లన్న దేవుని జాతర



ముధోల్ :అమృత్ తెలంగాణ: మండలం లోని ఎడ్ బిడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవుని జాతర ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ, గ్రామస్తులు తెలిపారు. ఈ జాతర 11వ తేదీనుండి 15వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ నెల నేడురాత్రి శ్రీ మల్లన్న దేవుని కళ్యాణ మహెూత్సవం,12న చల్లని అంబళ్ళు,13న దేవుని పల్లకి ఊరేగింపు,14న కుస్తీ పోటీలు,రాత్రి అగ్నిగుండా ప్రవేశం,సుమారు రూ.లక్ష తో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు..ఫైనల్ కుస్తీ పోటీల్లో ఫైనల్ విజేతకు 10 వేల నగదు.50 గ్రాముల వెండికడియం,రెండవ విజేతకు5వేల నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.15న అడపడుచుల జాతర, అంబలి కుండా ఇంటికి తేవడంతో జాతర ముగుస్తుంది.ఈ జాతరకు బైంసా నుండి ప్రత్యేక బస్సులు నడుప బడుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఫార్మా రద్దని.. మళ్లీ భూసేకరణనా

రంగారెడ్డి : "ఫార్మాకు మాభూమి ఎలాంటి సంబంధం లేదు. నిషేధిత జాబితా నుండి మా భూములు తొలగించాలి. 2500 ఎకరాలు సాగు యోగ్యమైన భూములే. మా అంగీకారం లేకుండా.. మా భూములను తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదు. ఇప్పటికే తీసుకున్న 20ఎకరాల ఫార్మా భూములకు మాకు ఎలాంటి సంబంధం లేదు. మా భూముల జోలికి మాత్రం రావద్దు".

వెంకట్ రెడ్డి, నానక్ నగర్ మాజీ సర్పంచ్

"గత ఎన్నికలకు ముందు ఫార్మసిటీని రద్దు చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఫార్మా కు ఇచ్చిన రైతులు మినహా కొత్త రైతులు భూములు ఇవ్వద్దన్నారు. వారే అధికారుల్లోకి వచ్చారు. ఫార్మా భూములు రద్దు చేయకపోగా.. మళ్ళీ అదనంగా 2500 ఎకరాలు భూములు తీసుకుంటున్నారు. ఇదెక్కడి న్యాయం%ా% మాకున్న భూములు వందల ఎకరాలు లేవు. కేవలం ఎకరా, రెండు ఎకరాలు, మూడు ఎకరాలకు మించిన రైతులు లేవు. ఈ నాలుగు గ్రామాల రైతుల భూముల జోలికి రావద్దు".

కవుల సరస్వతి,

ఫార్మాసీటి వ్యతిరేక పోరాట సమన్వయకర్త

ఇది రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నక్కర్త మేడిపల్లి, కుర్మిద్ధ, నానక్ నగర్, తాడిపర్తి గ్రామాల రైతుల వేడుకోలు. ఫార్మా కోసం పైన పేర్కొన్న నాలుగు గ్రామాల్లో ప్రభుత్వం మరో 2500 ఎకరాల భూసేకరణకు రైతులకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో రైతులు ఆందోళనకు పూనుకున్నారు. గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. మా భూముల జోలికి రావద్దని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు జోక్యం చేసుకుని రైతులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడించే ప్రయత్నం చేస్తానని రైతులు శాతించాలని సూచించారు. ఏసీపీ హామీ మేరకు ఆ నాలుగు గ్రామాలకు చెందిన రైతులతో ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయం ఆవరణలో మంగళవారం మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళనకు గల కారణాలను ఒక్కొక్క రైతు నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కందుకూరు, మహేశ్వరం, యాచారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 20వేల ఎకరాల భూములను ఫార్మా కోసం సేకరించిందని రైతులు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఆ భూములకు మాకు ఎలాంటి సంబంధం లేదని.. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పాత్రలో ఉన్న నాయకులు తమ గ్రామాలను సందర్శించి సందర్భంగా ఫార్మకు వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. ఫార్మా కు తీసుకున్న 20వేల ఎకరాల మినహా సెంటు భూమి కూడా ప్రభుత్వానికి ఇవ్వవద్దని ఆ సందర్భంగా తమకు భరోసా ఇచ్చారని రైతులు డీసీపీ దృష్టికి తెచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మాను రద్దు చేయడంతో పాటు ఆ భూముల్లో తిరిగి రైతులకు ఇస్తామని వాగ్దానం చేశారని చెప్పారు. అనుకున్నట్టే ప్రభుత్వ మారింది.. నాడు రైతుల పక్షాన వాగ్దానం చేసిన నాయకులే అధికారంలో ఉన్నారు. 20వేల ఎకరాల ఫార్మా సిటీని రద్దు చేయకపోగా.. ఆ భూమిలు రైతులకు తిరిగి ఇవ్వకపోగా.. నానక్ నగర్, మేడిపల్లి నకర్త, కుర్మిద్ధ, తాడిపర్తి గ్రామాలకు చెందిన మరో 2,500 ఎకరాల భూములను మళ్లీ సేకరిస్తుందని రైతుల డీసీపీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా తమకు నోటీసులు జారీ చేశారని గుర్తు చేశారు. భూముల సర్వేలు చేస్తున్నారని వివరించారు. తమ భూములను ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించారని ఆందోళన వెలిబుచ్చారు. రైతుబంధు రాకుండా చేశారన్నారు. భూముల క్రయవిక్రయాలు జరపకుండా.. మొటేషన్ కాకుండా బ్యాన్ చేశారని ఆందోళన వెలిబుచ్చారు. పంట రుణం కూడా రాకుండా చేశారని వివరించారు. తాము ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. "నా బిడ్డ పెండ్లికి కట్నం ఇవ్వాలి. భూమి అమ్ముడు పోతే నా బిడ్డకు కట్నం ఇస్తానని పెళ్లి సందర్భంగా మాటిచ్చిన. ఆతింటి వారు వేధింపులు ఎక్కువయ్యాయి. భూమి అమ్ముడు పోవడం లేదు. కట్నం ఇచ్చే పరిస్థితి లేదు. వారి వేధింపుల వల్ల నా బిడ్డ ఆత్మహత్య చేసుకుంది. నేను ఎవరికి చెప్పుకోవాలి ఆ బిడ్డకు చిన్న కూతురు ఉంది. ఆ కూతుర్ని నేనే పోషించుకుంటున్న. ప్రభుత్వం తమ భూములు అమ్ముకోనివ్వకపోవడం వల్ల కట్నం ఇచ్చుకోలేక పోయిన. నేను దురదృష్టవంతుణ్ణి. నా బిడ్డను కోల్పోయిన" అంటూ కుర్మిద్ధ తండాకు చెందిన లాలు నాయక్ అనే రైతు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం 20,000 ఎకరాలు ఫార్మాసిటీ తీసుకోగా.. అందులో 12 వేల ఎకరాలు అసైన్మెంట్ ల్యాండ్, 8000 ఎకరాలు పట్టా ల్యాండ్ తీసుకుంది. ఆ సందర్భంగా రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది. 2016 భూసేకరణ చట్టప్రకారం పరిహారం ఇస్తామంటుంది. ఆ సందర్భంగా ఫార్మా రైతులు వ్యతిరేకించారని తెలిపారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. వారి విన్నపాలను ప్రభుత్వం పట్టించుకోలేదు. మళ్ళీ కుర్మిద్ధ, నక్కర్థ మేడిపల్లి, నానక్ నగర్, తడిపర్తి గ్రామాల్లో 2500 ఎకరాల భూములను తీసుకునేందుకు నోటీసులు ఇస్తుంది. అదే విధంగా నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వ తమ భూములను సర్వే చేయిస్తుంది. ఈ సర్వేలను అడ్డుకుంటున్నామని రైతులు డీసీపీతో తెలిపారు. 2500 ఎకరాలో 1200 ఎకరాలు టీఎస్ ఐఐసీ పేరుతో ఉండగా.. మరో 1000 ఎకరాలు రైతుల పేరుతో ఉంది. ఈ భూములనే నిషేధిత జాబితాలో పెట్టారు. వీటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని వేడుకున్నారు.



ప్రతి రైతు అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా : మహేష్ డీసీపీ సునీతా రెడ్డి

రైతుల తమ భూములు కోల్పోతున్న తరుణంలో ఆందోళన వ్యక్తం చేయడం సహజమని, ఆందోళన శాంతియుతంగా చేసుకోవాలని మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి తెలిపారు. అశాంతికి తావు ఇవ్వకూడదన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ దిష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలన్నారు. రైతుల నుంచి అభిప్రాయాన్ని సేకరించడం జరిగిందని.. ఇప్పటికే ఈ వ్యవహారంలో తనకు అవగాహన ఉన్నప్పటికీ రైతుల నుంచి నేరుగా మాట్లాడితే వారి సాధకబాధకులు తెలుసుకొని ప్రభుత్వం తీసుకుపోయేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు చేసే ధర్నాలు శాంతియుతంగా జరగాలని సూచించారు. డీసీపీ సునీతా రెడ్డి తో పాటు ఏసీపీ కేపీవీ రాజు, రాజు గ్రీన్ ఫార్మా పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్, యాచారం సీఐ నర్సింహా రావు, నాలుగు గ్రామాల ఫార్మా భూ నిర్వాసితులు ఉన్నారు.

# పల్లెల్లో చిచ్చుపెడుతున్న బెల్ట్ షాపులు..!




దుబ్బాక :అమృత్ తెలంగాణ: పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు చిచ్చు పెడుతున్నాయి.విచ్చల విడిగా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తుండడంతో మద్యానికి బానిసలైన పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారు. తరచూ గొడవలతో వారి కుటుంబాలు విచ్ఛిన్నమై రోడ్డున పడుతున్నాయి.మరీ ముఖ్యంగా యువత మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది. కొంతమంది యువత మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల పాలవుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నా ఈ "ఇల్లీగల్ దందా"పై అధికారులు కొరడా ఝుళిపించడం లేదు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాల్లో

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, లైసెన్సులు, టాక్సు చెల్లించకుండానే విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలుస్తున్నా.. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని,ఆ శాఖల ఆఫీసర్లు మామూళ్ల మత్తుల్లో ఉంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆఫీసర్లు చెప్తున్నప్పటికీ.. ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామాల్లో సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే ఈ బెల్టు షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయని.. వైన్స్ షాప్ ల కంటే ఈ బెల్ట్ షాపుల్లోనే మద్యం విక్రయాలు అధికంగా ఉంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

కంట్రోల్ లేదు.. ఎంకరేజే..

దుబ్బాక నియోజకవర్గంలోని ఆయా తండాలు, గ్రామాల్లో మద్యాన్ని విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.దుబ్బాక మండల కేంద్రంలో 3 వైన్ షాపులు, రెండు బార్ అండ్ రెస్టారెంట్లు ఉంటే.. మండల వ్యాప్తంగా 100 వరకు బెల్టు

షాపులు నడుస్తున్నట్లు సమాచారం. దుబ్బాక మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాత్రం సగటున గ్రామానికి 4 నుంచి 5 బెల్టుషాపులున్నాయి.బెల్ట్ షాపుల్లో ఒక్కో మద్యం సీసాపై రూ.20 నుంచి రూ.30 అదనంగా తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఈ అక్రమ దందాను కంట్రోల్ చేయాల్సిన ఆఫీసర్లే.. వారిని ఎంకరేజ్ చేస్తున్నారన్న విమర్శలున్నాయి.ఈ విషయంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే ఈ బెల్ట్ దందా సాఫీగా జరుగుతుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కేరళతోపాటు దక్షిణాదిని విస్మరించారు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు కేంద్ర బడ్జెట్ దేశంలోని సామాన్యులకు, రైతులకు హాని కలిగిస్తోందని విమర్శించారు. ఉభయ సభల్లో బడ్జెట్ చర్చ సందర్భంగా బీహార్, ఇతర రాష్ట్రాలకు ప్రోత్సాహం ఇచ్చినప్పటికీ, కేరళతో సహా దక్షిణ భారత రాష్ట్రాలను విస్మరించారని విమర్శలు వచ్చాయి. రాజ్యసభలో జరిగిన చర్చలో సిపిఎం ఎంపి వి శివదాసన్ మాట్లాడుతూ.. వయనాడ్ ఇప్పటికీ కేరళకు కన్నీటి ధారగా మిగిలిపోయిందని, బడ్జెట్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తూనే ఉందని అన్నారు. వయనాడ్ భారత గణతంత్రంలో భాగం కాదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉందని విమర్శించారు. గ్రామీణ భారతదేశం నిర్లక్ష్యం చేయబడిందని అన్నారు. ప్రకటించిన ప్రాజెక్టుల్లో దేనికీ నిధులు కేటాయించలేదని, ఉపాధి హామీ పథకంలో ఎలాంటి పెరుగుదల ఉండటం లేదని అన్నారు. 2020-21కు కేటాయించిన ప్రాజెక్టుకు ప్రస్తుతం రూ.86,000 కోట్లు మాత్రమే అందిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనమవుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలు పెద్దయెత్తున అమ్మేందుకు సిద్ధమవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ఇక డబ్బులు లేవని, పంటల బీమాకు కేటాయింపు తగ్గించారని అన్నారు. ఎరువుల సబ్సిడీ తగ్గించారని, దళిత, ఆదివాసీ స్కాలర్‌షిప్ పథకాలను తగ్గించారని పేర్కొన్నారు. సంక్షేమ పెన్షన్లలో ఎటువంటి పెరుగుదల లేదని శివదాసన్ అన్నారు. మంగళవారం బడ్జెట్ చర్చకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తారు. బడ్జెట్ సమావేశాల మొదటి దశ గురువారం వరకు కొనసాగాల్సి ఉన్నప్పటికీ, మంగళవారం బడ్జెట్ సమాధానంతో ఇది ముగిసే అవకాశం ఉంది.

**జనాభా లెక్కలు నిర్వహించాలి : రాజ్యసభలో సోనియాగాంధీ డిమాండ్**

జనాభా లెక్కలు వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం ఆమె మాట్లాడుతూ.. దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రతా చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ) కింద ప్రయోజనాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. జనాభా గణనను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులను 2011 జనాభా లెక్కల ప్రకారం గుర్తిస్తున్నామని, తాజా జనాభా సంఖ్యల ప్రకారం కాదని అన్నారు. 2013 సెప్టెంబర్‌లో యుపిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ 140 కోట్ల భారతీయులకు ఆహారం, పోషక భద్రతను నిర్ధారించే లక్ష్యంతో చేపట్టిన చర్యల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే లబ్ధిదారుల కోటా ఇప్పటికీ నిర్ణయించబడుతుందని తెలిపారు. ఈ ఏడాది జనాభా గణన నిర్వహించే అవకాశం లేదని బడ్జెట్ కేటాయింపులు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. వెంటనే జనాభా లెక్కలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# సేంద్రియ ఆహారంతోనే ఆరోగ్యానికి మేలు



వీరవాసరం :అమృత్ తెలంగాణ:. సేంద్రియ ఆహారంతోనే ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ టికెవి.లక్ష్మీకాంతం అన్నారు. వివిధ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. మండలంలో పెంచుతున్న పోషణ వాటికలను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ వాటికల్లో ఎనిమిది రకాల ఆకు కూరలతో పాటు వివిధ పండ్ల మొక్కలను కూడా పెంచుతున్నారు. వాటికల్లో పెంచిన ఆకు కూరలను, పండ్లను గర్భిణులకు అందజేస్తారు. ఈ సందర్భంగా చింతలకోటిగరువు ఆకుకూరలను పెంచిన అంగనవాడీ కార్యకర్త జానకి, సహాయకురాలు సావిత్రిని సిడిపిఒ అభినందించారు. అనంతరం రాయకుదురు జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించి సైకిల్ ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరోజిని, ఉపాధ్యాయులు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడు : బేటీ బచావో బేటీ పడావో అంటూ స్థానిక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలిక ఉన్నత పాఠశాల వద్ద కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు నివారించాలని, బాలికల అక్రమ రవాణాఅరికట్టాలని, ఆడపిల్లలను చదువు మానిపిం చకుండా చదివించాలని తెలిపారు

# పేదలకు నీళ్లు లేవు.. నివాసాల్లేవు.. సైకిల్ ట్రాక్‌లు అవసరమా? : సుప్రీం కోర్టు





న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ:పేదలకు ఇళ్లు సమకూర్చేందుకు, శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వాల వద్ద డబ్బుల్లేవని, సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయడం అవసరమా? అని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. దేశంలో సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. ”ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బు లేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటిది సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు” అని జస్టిస్ అభరు ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. ”మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ, మీకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా..?” అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# బర్డ్ ఫ్లూతోనే కోళ్లు మృత్యువాత


రాజమహేంద్రవరం:అమృత్ తెలంగాణ:.కోళ్ల మృత్యువాతకు బర్డ్‌ఫ్లూ వైరస్ కారణమని ధ్రువీకరణ అయ్యింది.తూర్పు గోదావరి జిల్లాలో 15రోజులుగా అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్ల నమూనాలను పూణేలో ల్యాబ్‌కు పంపించారు. ఈ వైరస్ బర్డ్ ఫ్లూగా నిర్ధారిస్తూ ల్యాబ్ నివేదికను సోమవారం పంపించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. తూర్పు గోదావరిజిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని గుర్తించిన పౌల్ట్రీకి ఒక కిలో మీటర్ పరిధిలో రెడ్ జోన్‌గా, మరో పది కిలో మీటర్ల వరకూ సర్వేలైన్స్ జోన్‌గా ప్రకటించారు. జిల్లాలో అనపర్తి,బిక్కవోలు,పెరవలి,ఉండ్రాజవరం, రాజానగరం, రంగంపేట మండలాల్లో అధికంగా పౌల్ట్రీలు ఉన్నాయి. గతేడాది డిసెంబరు నుంచి వైరస్ కారణంగా కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల 15 రోజులుగా సమస్య తీవ్ర రూపందాల్చింది. జిల్లాలోని పౌల్ట్రీల్లో 2.13 కోట్ల కోళు ఉంటే రోజుకు 80లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం రోజుకు 60 లక్షలనుంచి 65 లక్షల గుడ్లు వస్తున్నాయి. గతంలో బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాంరాష్ట్రాలకు 20 లారీల గుడ్లు ఎగుమతి అయ్యేవి.ప్రస్తుతం10నుంచి 12 లారీలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి.బర్డ్ ఫ్లూగా నిర్ధారణ కావడంతో వైరస్ ప్రబలకుండాతగిన చర్యలు తీసుకుంటు న్నామని తూర్పుగోదావరి పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసరావు తెలిపారు.

# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!



మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్



కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,




# సూపర్ హాల్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com